# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కుట్టు మిషన్ శిక్షణ ఎంతో దోహదపడుతుంది

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (15 ఆగస్ట్ 2026)** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ మీర్‌పేట్ 60వ డివిజన్ పాష్ కాలనీ ఫేజ్-2లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన ఉన్న లయన్స్ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కుట్టు మిషన్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. కుటుంబంలో భర్త సంపాదిస్తున్నా భార్య ఖాళీగా కూర్చోకుండా కుటుంబం కోసం ఏదో ఆసరాగా కావాలని ఆలోచించి ఏదైనా పని చేస్తే తన పిల్లలకు ఫీజులు, ఇంట్లో చిన్న చిన్న ఖర్చులు, రూమ్ కిరాయి ఖర్చు వెళ్లదీయోచ్చని వేడి నీళ్లకు చల్లనీళ్ళాగా చేదోడు వాదోడుగా ఉండాలని సమాజంలో ప్రతి మహిళ ఆలోచిస్తుందన్నారు. అందుకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందుతూ తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని ఆకాంక్షించారు.



మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం తో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా జిల్లా లయన్ గవర్నర్ సురేష్ జగ్నాని, మురళి మనోహర్, ఎం జె ఎఫ్ ప్రాంతీయ చైర్ పర్సన్, పి. దిలీప్ కుమార్, సురసాని సుధాకర్ రెడ్డి, డాక్టర్ మహేందర్ రెడ్డి, రాం రెడ్డి, మాజీ కార్పోరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు!

- 61వ రోజుకు చేరిన 'తల్పునూర్' వాసుల రిలే నిరాహార దీక్ష
- స్వాతంత్ర్య దినోత్సవం నాడూ కొనసాగిన నిరసన




**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు మిన్నంటిన వేళ.. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఆ గ్రామ ప్రజలు మాత్రం నిరసన బాటలోనే పయనించారు. తమ గ్రామాన్ని వనపర్తి జిల్లా నుంచి తొలగించి, నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో తల్పునూర్ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి 61వ రోజుకు చేరుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజూ కూడా వీరు దీక్షా శిబిరంలోనే నిరసన తెలియజేశారు. తల్పునూర్ గ్రామం నుంచి వనపర్తి 30 కి.మీ. దూరంలో ఉంది, నాగర్‌కర్నూల్ కేవలం 14-15 కి.మీ. దూరంలోనే ఉందన్నారు. అన్ని అవసరాలకు చేరువలో ఉన్న నాగర్‌కర్నూల్‌పైనే ఆధారపడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గతంలో తమ గ్రామం నాగర్‌కర్నూల్ పరిధిలోనే ఉండేదని, పాలనా సౌలభ్యం కోసం తిరిగి తమ గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలోనే విలీనం చేయాలని "వనపర్తి జిల్లా వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు" అంటూ డిమాండ్ చేస్తున్నారు. గత రెండు నెలలుగా నిరసనలు తెలుపుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి, తమ డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (ఆగస్ట 15 2026)** సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పండ్లు, టిఫిన్లు పంపిణీ చేసి వారితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు పోరాటాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించిన నాటి నుంచి దేశం ఒక్కో అడుగు, ఒక్కో మెట్టు ఎక్కుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశ అభివృద్ధికి కృషి చేసిన గత ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు,



సైనికులు, రైతులు, కార్మికులు, శాస్త్రవేత్తలు, యువతతో పాటు ప్రతి భారతీయుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి యువకుడికి ఉద్యోగం, ప్రతి రైతుకు భరోసా, ప్రతి మహిళకు భద్రత, ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన



స్వాతంత్ర్య స్ఫూర్తి అని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, దీప్లాల్ చౌహన్, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సాంబశివ, శ్రీనివాస్ నాయక్, బొక్క రాజేందర్ రెడ్డి, బాల్ రాజ్, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దయానంద్ ముదిరాజ్, లప్ప లక్ష్మణ్, సుర్వి లత శేఖర్ గౌడ్, పంతంగి మాధవి, లలిత జగన్, గీత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## శేషాద్రి నగర్ కాలనీ లోఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (15 ఆగస్ట్ 2026)**మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ పరిధి నాదర్ గూల్ 57వ డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రజలందరూ సోదరభావంతో కుల మతాల తారతమ్యం లేకుండా కలిసి మెలగాలని, శేషాద్రి నగర్ కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కాస సోమయ్య ఉపాధ్యక్షులు రాకేష్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, లక్ష్మీకాంత్, ట్రెజరర్ నరేందర్, అడ్వైజర్లు డి లావా, బి రాజు నాయక్, బి బుచ్చిరెడ్డి, ఏ రాజేందర్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**మన తొలి వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకలకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. డీఆర్‌డీఏ, వివిధ సంస్థల సంయుక్త సహకారంతో మిల్లెట్ కేఫ్ వాహనాలు, డ్రోన్ పరికరాలను పంపిణీ చేయడంతో పాటు, దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ శ్రీ అక్షాంశ్ యాదవ్ అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకారెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్ ,ఆర్డీవో కృష్ణారెడ్డి, మంజుల - వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తల్పునూరు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

స్కూల్ విజేతలకు, ప్రతిభావంతులకు నగదు బహుమతుల ప్రధానం

హాజరైన ఐఐటీ, ప్రముఖ సంస్థల పూర్వ విద్యార్థులు





**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** వనపర్తి జిల్లా, రేవల్లి మండలం, తల్పునూరు గ్రామంలోని చైతన్య యువజన సంఘం అధ్యక్షులు టీ భాస్కర్ ఆర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ హెచ్ఎం అలివేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ జి. ఇంద్రా రెడ్డి, క్వాల్కమ్ సీనియర్ డైరెక్టర్ మహేశ్వర్ సింగ్, మైక్రోసాఫ్ట్ సీనియర్ డైరెక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.?ఈ సందర్భంగా 10వ తరగతిలో విజేతలుగా ఎం. భరత్ కుమార్, కే. పావని, చందనలకు పాత్రికేయులు టి. శేఖర్ మొదటి బహుమతి రూ. 5వేలు, ద్వితీయ బహుమతి రూ. 3వేలు, తృతీయ బహుమతి రూ. 2వేల నగదు బహుమతులు అందజేశారు. అలాగే మాజీ ఐఈఎస్ జి. నవీన్ రెడ్డి తరఫున ప్రతిభావంతులైన విద్యార్థులకు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ జి. పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్‌డి. ఆలియా, నాయకులు జి. కురుమయ్య, కల్మూరి కిరణ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బైక్ రైడింగ్ ఆకతాయిలకు వార్నింగ్

ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**మన తొలివెలుగు జోగులాంబ గద్వాల రిపోర్టర్ గడ్డం సుధాకర్:**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రోడ్లపై యువకులు చేసే విన్యాసాలు, ట్రిపుల్ డ్రైవింగ్, మరియు ప్రమాదకర బైక్ రైడింగ్‌లు చేస్తున్న ఆకతాయిలకు ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తీవ్ర హెచ్చరికలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ సిఐ కార్యాలయంలో యువకులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై.రోడ్లపై ప్రమాదకర స్టంట్లు, రేసింగ్‌లు బైక్ రైడింగ్ మరియు వేగంగా వెళ్లే వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఇలాంటి మరి ఒకసారి చేస్తే కఠిన చర్యలతో పాటు జైలు పంపడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై తెలియజేశారు.

## దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (15 ఆగస్ట్ , 2026)** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని దేశానికి త్యాగ మూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువ లేనివని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి తెలిపారు. భారతదేశ 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్, మల్లాపూర్, కొత్తపేట లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమరేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారంగారి శ్రీధర్, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రా

## నెట్టెంపాడు 99, 100 ప్యాకేజీ పనులు వెంటనే పూర్తి చేయాలి

**పెండింగ్ పనులతో రైతులకు ఇబ్బందులు**

**కలెక్టర్‌కు ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రైతుల వినతి**



**మన తొలివెలుగు గద్వాల, ఆగస్టు 15 :** నెట్టెంపాడు 99, 100 ప్యాకేజీలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు నేతృత్వంలో రైతులు గద్వాల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. నెట్టెంపాడు ప్రాజెక్టు ఆలంపూర్ నియోజకవర్గంలోని వేలాది మంది రైతులకు ఎంతో కీలకమైనదని తెలిపారు. ప్రాజెక్టు కింద చేపట్టిన 99, 100 ప్యాకేజీల పనులు పూర్తయితే అనేక గ్రామాల రైతులకు సాగునీటి సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పలు పనులు అసంపూర్తిగా ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగునీటి కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులకు నీటి సమస్య మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. నెట్టెంపాడు ప్యాకేజీల కింద మిగిలిపోయిన కాలువలు, నిర్మాణ పనులు, పంపింగ్‌కు సంబంధించిన పనులు, ఇతర అనుబంధ పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని ఎమ్మెల్యే కోరారు. పనులు ఎక్కడ నిలిచిపోయాయి, ఎందుకు ఆలస్యం అవుతున్నాయి, వాటిని పూర్తి చేయడానికి ఇంకా ఎలాంటి చర్యలు అవసరమో సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్ పనులకు అవసరమైన నిధులను కేటాయించి, సాంకేతిక సమస్యలను పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని కోరారు. రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఇకపై పనుల్లో జాప్యం లేకుండా నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నెట్టెంపాడు ప్యాకేజీ పనులు పూర్తయితే సాగుభూములకు నీరు అందడంతో పాటు రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని, పంటల సాగు విస్తీర్ణం పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని రైతులు తెలిపారు. సాగునీటి సమస్య పరిష్కారమైతే రైతులకు ప్రతి సంవత్సరం ఎదురవుతున్న నీటి కొరత నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. పనులు ఆలస్యం కావడం వల్ల ప్రభుత్వ నిధులు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం రైతులకు అందడం లేదని, ప్రజాధనం వృథా కాకుండా ఇప్పటికే చేపట్టిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టు ప్రయోజనాలను ప్రజలకు అందించాలని రైతులు కోరారు. రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ సానుకూలంగా విని, నెట్టెంపాడు 99, 100 ప్యాకేజీలలో అసంపూర్తిగా ఉన్న పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

## పాలడుగులో అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మన తొలి వెలుగు మోత్కూర్ ప్రతినిధి :**మోత్కూర్ మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా, ఉత్సాహపూరితమైన దేశభక్తి వాతావరణంలో ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంతటి భగవంతుడు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సంబరాలను గ్రామంలో అందరి భాగస్వామ్యంతో జరుపుకోవడం సంతోషంగా ఉంది. అమరవీరుల, స్వాతంత్ర్య సమరయోధుల అసమాన త్యాగాల ఫలితంగానే నేడు మనం ఈ స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నాం. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. గ్రామాభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.వేడుకల్లో భాగంగా స్థానిక పాఠశాల విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ఊరేగింపుగా వచ్చి సభలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి పంద్రాగస్టు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దడిపల్లి సైదులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వంగూరి నరేష్, వివిధ వార్డుల సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## పదిహేనేళ్ల సమస్యకు పరిష్కారం

**బోర్ బావికి రిపేర్లు చేయించిన కౌన్సిలర్ పద్మా సోమయ్య**



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :**గత 15 సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక మూలపడిన బోర్ కు కౌన్సిలర్ కుక్కదూవు పద్మా సోమయ్య చొరవతో విముక్తి లభించింది. వార్డు ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి, కౌన్సిలర్ పద్మా సోమయ్య తక్షణమే స్పందించి బోర్ బావికి మున్సిపల్ అధికారుల సహకారంతో మరమ్మతులు చేయించారు. దీంతో స్థానికుల హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఈ బోర్ బావి పనిచేయకపోవడంతో వార్డు ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయాన్ని గమనించిన కౌన్సిలర్ పద్మా సోమయ్య ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించడం పట్ల స్థానిక ప్రజలు, వార్డు వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, తుపాకుల సురేష్ మెడబోయిన కుమార్, గోవిందు దండు కర్ణాకర్ కాలనీవాసులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మ విరిగిపడి విద్యార్థిని మృతి

**లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం**



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్ :**భువనగిరి ప్రభుత్వ బాగాయత్ పాఠశాలలో చెట్టు కొమ్మ విరిగిపడి హాలిమా అనే విద్యార్థిని ప్రమాదవశాత్తు మృతి చెందింది. బాధిత కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తక్షణ సహాయంగా 1,00,000 లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున కూడా తగిన సహాయం అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాలలో ఊహించని విధంగా జరిగిన ఈ ప్రమాదం స్థానికంగా ఎంతో విషాదాన్ని నింపింది.

## వనపర్తి వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు!

**61వ రోజుకు చేరిన 'తల్పునూర్' వాసుల రిలే నిరాహార దీక్ష**

**స్వాతంత్ర్య దినోత్సవం నాడూ కొనసాగిన నిరసన**




**మన తొలివెలుగు ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు మిన్నంటిన వేళ.. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఆ గ్రామ ప్రజలు మాత్రం నిరసన బాటలోనే పయనించారు. తమ గ్రామాన్ని వనపర్తి జిల్లా నుంచి తొలగించి, నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో తల్పునూర్ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి 61వ రోజుకు చేరుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజూ కూడా వీరు దీక్షా శిబిరంలోనే నిరసన తెలియజేశారు. తల్పునూర్ గ్రామం నుంచి వనపర్తి 30 కి.మీ. దూరంలో ఉంది, నాగర్‌కర్నూల్ కేవలం 14–15 కి.మీ. దూరంలోనే ఉందన్నారు. అన్ని అవసరాలకు చేరువలో ఉన్న నాగర్‌కర్నూల్‌పైనే ఆధారపడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గతంలో తమ గ్రామం నాగర్‌కర్నూల్ పరిధిలోనే ఉండేదని, పాలనా సౌలభ్యం కోసం తిరిగి తమ గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలోనే విలీనం చేయాలని "వనపర్తి జిల్లా వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు" అంటూ డిమాండ్ చేస్తున్నారు. గత రెండు నెలలుగా నిరసనలు తెలుపుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి, తమ డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి :** మోత్కూర్ మండల కేంద్రంలోని అనాజీపురం రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా, ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుని నాయకులకు, కార్యకర్తలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ..మన దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించడం కోసం తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులందరి పోరాట ఫలాన్ని నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ నూనెముంతలా విమల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ ఛైర్పర్సన్ గద్దం స్వప్న సోంనర్సయ్య, పేలపూడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిల్లర్లు, జిల్లా కార్యదర్శులు అవిశెట్టి అవిలమల్లు, కూరెళ్ల శ్రీరాములు, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల్లో అన్నతమ్ముల మధ్య ఘర్షణ

**అన్న వదిన చేతిలో వెంకటేష్ మృతి**



**మన తొలి వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జంగిటి రవీందర్:** యాదగిరి గుట్ట మండలం దాతరుపల్లి మధిర గ్రామం గొల్ల గుడిసెలలో అన్న దమ్ముల మధ్య భూతగాదా నేపథ్యంలో జరిగిన గొడవలో తమ్ముడు వెంకటేష్ మృతి చెందాడు. అన్న బుచ్చయ్య ఆయన భార్య కేతమ్మ, అరవింద్ అనే వ్యక్తులు చుక్కల వెంకటేష్ పై చేశారు. ఈ దాడిలో చుక్కల వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చుక్కల వెంకటేష్ చికిత్స పొందుతూ చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు: వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా పంపిణీ కార్యక్రమం



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది. వనపర్తి జిల్లా కలెక్టరేట్ వేదికగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా రేవల్లి, ఏదుల మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై కార్డులను అందజేశారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాడల పర్వతాలు, రేవల్లి మండల అధ్యక్షుడు యండి సుల్తాన్ అలీ, ఏదుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పందెం సుఖేందర్ రెడ్డి, సర్పంచులు టప్పు రాజయ్య, లోడే అంజలమ్మ, పాంపురం రేణుక, పరశు రామ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే దీజ సెల్ అధ్యక్షుడు ఎద్దుల కురుమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూర చందు, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్పునూర్ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు: ప్రతిభావంతులకు నగదు బహుమతులు



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** మండలంలోని తల్పునూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. హెచ్ఎం అలివేలు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీ టాపర్లు భరత్, పావని, చందనలకు 'జనంసాక్షి' పాత్రికేయులు టి. శేఖర్, మాజీ ఐఈఎస్ జి. నవీన్ రెడ్డి నగదు బహుమతులు అందించారు. పూర్వ విద్యార్థులు డాక్టర్ జి. ఇంద్రా రెడ్డి, మహేశ్వర్ సింగ్, లక్ష్మణ్ హాజరై విద్యార్థులను అభినందించారు. సర్పంచ్ జి. పావని, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కంటైనర్ ముందే మువ్వన్నెల జెండా.. దేశభక్తి ఘనం, సౌకర్యాల్లో శూన్యం!

**అక్కడే జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్!**



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో :** స్వాతంత్ర్య వేడుకల వేళ ఆ గ్రామంలో దేశభక్తి ఘనంగానే చాటారు.. కానీ, ఆ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి హృదయం ద్రవించిపోయింది. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పల్లెమోని కాలనీ 2017లో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. నాటి నుంచి నేటి వరకు సొంత భవనం లేక అద్దె ఇంట్లోనే పాలన సాగించగా, అది కూడా శిథిలావస్థకు చేరింది. దీంతో వేరే దారి లేక సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తన సొంత పొలంలో ఓ చిన్న 'రెడీమేడ్ కంటైనర్' ఏర్పాటు చేసి అక్కడి నుంచే గ్రామాభివృద్ధి పనులు చూస్తున్నారు. ?శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆ కంటైనర్ ముందే జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఏళ్లు గడుస్తున్నా తమ గ్రామానికి భవనం లేకపోవడంపై గ్రామస్తులు తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పల్లెమోని కాలనీ పంచాయతీ భవనానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని సర్పంచ్, గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇసామియా బజార్ లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ**



**మన తొలివెలుగు తెలంగాణ బ్యూరో రిపోర్టర్ :** గోషామహల్ నియోజక వర్గం, బేగంబజార్ డివిజన్, ఇసామియా బజార్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఇసామియా బజార్ వెల్ఫేర్ కమిటీఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బద్దం సతీష్ గౌడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇసామియా బజార్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు దిలీప్, నవీన్ గౌడ్, వెంకట్, అశోక్, లోహిత్, అఖిలేష్, దుర్గ ప్రసాద్, గోవింద్, విట్టల్, వాసు, రాజేందర్ మలని, జి.కె , స్థానిక బస్తీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

